


# వాన ముసిగింది!

"ఇంగలెయ్యే, పొద్దెక్కి సంగనసేపు అయ్యింది", పెండ్లాం అరుపుతో నిద్రలోనుంచి ఈ లోకంలోకి వచ్చినాడు పుల్లన్న.

"అబ్బా!" అని వొళ్ళిరుచుకొని గోనెపట్టా, దుప్పటీ చుట్టుకోకుండా అట్నే లేచి కూర్చున్నాడు. బైట కసువు నూక్కుంటూనో, ప్యానీళ్ళు చల్లుకుంటూనో వున్న ఆడోళ్ళు తప్పిస్తే మొగోళ్ళు ఎవురూ కనిపిచ్చలేదు. అక్కడక్కడా యిద్దరు ముగ్గురు కనిపిస్తున్నా, వాళ్ళు గూడా అప్పడే లేచి దొడ్డికి బోనీక బైటికొచ్చినోళ్ళే. "సంక్రాంతి పండగ బొయ్యి గింజలు యింటికొచ్చినాయంటే యింగ కూలోల్లకూ, సేద్యగాండ్లకూ పని లేదు. ఇంగ పొద్దుగూకులు వాన కోసం చూడల్ల" అనుకుని గట్టిగా నిట్టూర్పు వదిలాడు.

27-1-95 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

"నియ్యమ్మ యాపవుల్లతో మొగం తిక్కి సంగవ దినాలు అయిపాయ ఏటికాణ్ణుంచి గెట్టు మీది కొచ్చివంక యాపవుల్లలకు కూడా కరువే! తూ! ఏం బతుకు" గొణుక్కుంటూ కట్ట మీది నుంచి లేచాడు.

ఇంతలో పడమటి నుంచి కొంతమంది రైతులు సుబ్బారెడ్డి యెంట పైగేరిలోంచి వస్తూ కనిపిచ్చి వారు. "యబ్బ వాయనా! శనిద్రం మొగం పొద్దన్నే కనిపిచ్చె గదరా!" అని విసుక్కున్నాడు వుల్లన్న. సుబ్బారెడ్డి యెంట వొస్తున్న రైతుల్లో కాపోళ్ళు కొంతమంది, తన కులపోళ్ళు బలి జోళ్ళు గూడా వున్నారు. వాళ్ళను చూస్తూ వుంటే కటికోని ఎంట పోతున్న గొర్రె పిల్లల మాదిరి కని పిచ్చినారు. ఆ గుంపును దగ్గరకు రానిచ్చి "నచ్చిరి సోదరుల్ నచ్చిరి బందుగులు" అని ఆరున్నొక్క శ్రుతిలో రాగం ఎత్తి "నచ్చిర్నాకొడుకులు" అని హఠాత్తుగా ఆపాడు. "పోగాలం దాపురించినంక ఎవురి మాటలు ఇనిపిస్తాయి. పోండి, పోండిరే! పాలె గూట్లో ఇరుక్కున్నట్టే నా కొడకల్లారా పొయి పావండి" అని వాళ్ళకు వినపడేట్టు అరిచినాడు. సుబ్బారెడ్డి గుర్రుమని వుల్లన్న పక్క తిరిగి చూసి సరసరా ముందుకు పోయినాడు.

"ఇదుగో చెప్పేది నీక్కాదూ! మనిసన్నాక వొగ తూరి చెప్తే యినాల. నీ అంతకు నువ్వు నోరుమూస్కోని కూకోమంటే కూకుంటావా! వూర్లో బొయ్యే శనిద్రమూ నా నెత్తి మీదికి రమ్మని పిలుస్తాంటావు. ఊర్లో యానాబట్ట యెట్లాబోతే నీకేంటికి?" అని గయ్యుమని అంటుకుంది సావిత్రమ్మ.

మంచి లగు మీదున్న వుల్లన్నకు వొళ్ళు మండింది. "నా యిష్టం నా నోటికొచ్చిన పాట పాడ్తా. నోటికొచ్చిన మాట మాట్లాడ్తా. నేనేం తప్పు మాట్లాడిన్నానా. అయినా నీ కెందుకే మగోళ్ళ యవ్వారాలు. నువ్వు బొయ్యి నీ పని చూడు పో, పో! పోయే!" అంటూ పయ్యారంగా సాగదీసినాడు.

ఇంతలో వుల్లన్న మనమరాలు బైటికొచ్చింది. "తాతా! తాతా! పది పైసలియ్యవా? సొంగ కొనుక్కుంటా" అనింది గోముగా –

"నాకాడ యాడుందే! జేజికాడ వుంటాది పో" అంటూనే లోపల బాడి జేబిలో ఎతికి ఐదు పైసలు ఆ పిల్ల చేతిలో పెట్నాడు. ఆ పిల్ల పరవారింది.

మాట్లాడటానికి వుల్లన్నకు ఇంగెవురూ లేరు. సావిత్రమ్మ లోపల పని చేసుకుంటూ వుంది. లొడలొడమని గిన్నెలు తపాలాల చప్పుడు బైటికి వినిపిస్తూ వుంది. వుల్లన్నకు నిద్రమత్తు ఇంగా దిగలా! కూర్చున్నోడు కూర్చున్నట్టే పది నిముషాలు కునుకు తీసినాడు.

"తాత! తాత!" అని మనుమరాలు రెక్క పట్కోని గుంజుతూ వుంటే వుల్లన్నకు మెలుకువొచ్చి "యేందే" అన్నాడు.

"మా నాయన! వొచ్చినాడు!" "మా యమ్మ... వొచ్చినాది" అనుకుంటూ వొయ్యారంగా వూగుకుంటూ చెప్పింది ఆ పిల్ల. వుల్లన్న దిగ్గున లేచి నిలబడ్నాడు. బాట మీద సంచి భుజాన పెట్టుకొని వస్తున్న కొడుకు చిన్న ఈరన్న, ఎనకాలే ట్రంకుపెట్టె పట్కోని వొస్తున్న కోడలు సుబ్బమ్మ కనిపిచ్చినారు. వుల్లన్నకు నిద్రమత్తు దిగిపోయింది. దగ్గరికి రానిచ్చి "యేందిరా! ఇట్లొస్తివి" అంటూ సుబ్బమ్మ చేతిలోని పెట్టె తీసుకొని లోపల పెట్నాడు. సావిత్రమ్మ లోపల్నుంచి కొంగుతో చెయ్యి తుడుచుకుంటూ బైటికొచ్చింది. కొడుకు వైపు, కోడలి వైపు ఆశ్చర్యంగా చూసింది. కొడుకు బాగా చిక్కిపోయినాడు. కండ్లు గుంతలు పడ్నాయి. మొగం పీక్కపోయింది. చేతుల మీద నరాలు బైటికెళ్లబొడుసుకొనొచ్చినాయి. సావిత్రమ్మ యింగ ఏడుపు పట్టలేకపోయింది. ఏడుస్తూనే సుబ్బమ్మ పక్క తిరిగి "ఏమైంది పిల్లా యేమన్నా రోగం, రొష్టుగాని తగిలిందా? ఒక కారటుముక్క రాపిచ్చలాకపోతిరా! ఎట్లాటి పిల్లోడు ఎట్లయినాడు నాయినా" అంటూ మళ్ళీ ఏడుపు మొదులుపెట్టింది. వుల్లన్నకు గాని దిగులుగానే వుంది. అంత జంపు మనిషి రాతి దూలం గుంజేకోడెమాదిరి నున్నగా వుండేవోడు ఎట్లయిపోయినాడు అని అనుకుంటూనే.

"నువ్వూర్కోయే! పాపోడు ఎండనబడి వొచ్చి నాడు. కొంచెం నెమ్మదిపడ్నీ. వొస్తానే ఏడ్పులు తూడ్పులు పెడ్నావు' ' అని భార్యను కసురుకున్నాడు. చిన్నీరన్న గుడిసె లోపలికి బొయ్యి మూలగా కూర్చున్నాడు. ఎదురుగా సుబ్బమ్మ చతికిలబడింది. " ఏందమ్మా మళ్ళీ కూకుంటివి. లేచి బూతినండి" అని "ముందు వోళ్ళకు బువ్వ పెట్టు పాయే!" అంటూ భార్యను లేపాడు వుల్లన్న.

* * *

పయిటాల ఎండ నడినెత్తి మీద వుంది. ఇంట్లో అందరూ తిండి తిని తలా వొగమూల గోడకానుకోని కూర్చున్నారు. బైట గేరిలో ఎవురో పిల్లలు చిల్లాకట్టె ఆడతావున్నారు.

మంచెల్... గిలగిల... నరహరి... పిల్ల అంటూ లెక్కపెడ్తావున్నారు. వుల్లన్న చిన్నగా కొడుకు పక్కకు జరిగినాడు. కొడుకును ఆనుకొని కూర్చొని "ఏమైందిరా! ఈరిగా ఇట్లయినావు... మూడ్నెల్లకాడ ఈడ్నుంచి పొయినప్పుడు బాగానే వుందిగద" అన్నాడు. ఈరన్న యింతసేపు ఈ ప్రశ్న కోసరమే ఎదురుచూస్తున్నాడు. తండ్రి కదిపేసరికి ఒక్కసారి దుఃఖమొచ్చింది. "పొయినప్పుడు బాగానే వుంది. ఇరవై రోజులు దాటినంక ముందు జర్రమొచ్చింది. మామూలు జరమేగద అనుకున్నాం. జరంలోనే రక్తం బేదులు పట్కున్నాయి... జరంలో... మందులు..." ఇంక ఆ తరువాత ఈరన్న మాటలేవీ వినిపిచ్చలేదు. ఏడుస్తూ కూర్చున్నాడు. చెట్టంత కొడుకు ఏడుపు చూసి సావిత్రమ్మకూ ఏడుపొచ్చింది.

"ఎంత పని అయిందిరా దేవుడా! బంగారమంటి పిల్లోడు ఇట్లయినాడు... దేశంగాని దేశంల దేవుడో! కాంట్రాక్టరు ముండాకొడుకు వానికి దూముదగల. ఎట్ల జూసినాడో యేమో? పిల్లోణ్ణి డాక్టరు కాడి కన్నా గొండబోయినాడో లేదో దేవుడో!" అంటూ శోకాలు పెట్టింది. అత్తవెంట కోడలు ఏడుపు. ఈ పరిస్థితికి భయపడి చిన్నపిల్ల గూడ ఏడుపు మొదులుపెట్టింది. ఇల్లంతా ఏడుపులు, ఇంట్లో వాతావరణం బీభత్సంగా తయారైంది. ఆ ఇంట్లో ఏడ్వంది వుల్లన్న ఒక్కడే – ఆయనకు ఏడుపు రాదు. గుడిసె పైకి చూసుకుంటూ కూర్చుండిపోయినాడు.

కొంతసేపటికి ఎవరంతకు వాళ్ళు ఆగిపోయినారు. చిన్నపిల్ల ఎక్కిళ్ళు మాత్రం వినిపిస్తున్నాయి. సావిత్రమ్మ లేచి కొంగుతో ఆ పిల్ల కళ్ళు తుడిచింది. నీళ్ళు తాపనీక ఆ పిల్లను లోపలికి తీస్కపొయింది. " ఏమైందో నువ్వైనా చెప్ప సుబ్బులూ!" అంటూ కోడల్ను అడిగాడు వుల్లన్న. కొంసేపు ఆగి

---

ఆ ఊళ్ళో ఎవరికి ఏ కష్టమొచ్చినా ఆదుకునే ఆ ఐశ్వర్యవంతునికి రక్తహీనతవల్ల జబ్బు చేసింది. అతనికి వారం వారం రక్తం ఎక్కించాలని డాక్టర్లు సూచించారు. అతని గ్రూప్ రక్తం ఆ ఊళ్ళో ఒకే ఒక బట్టతల మనిషి వద్ద వుందని తెలిసింది. అతగాడు డబ్బుకు గడ్డి తినే పీనాసి అవడంవల్ల వెయ్యి రూపాయిలిస్తానని ఆశపెడ్తే, రక్తం ఇవ్వడానికి ఒప్పుకున్నాడు.

మరో వారం పోయాక ఆ ధనికుడికి మళ్ళీ రక్తం అవసరమై, ఆ పీనాసికి కబురు చేశాడు. ఈసారి అయిదు వంద లిస్తానన్నాడు. పీనాసి సరేనన్నాడు. ఆ తర్వాత వారం వంద ఇచ్చినా పీనాసి సంతోషంతో పుచ్చుకున్నాడు. ఒక వారం యాభై రూపాయిలు ఇవ్వబోయేసరికి పీనాసి అయోమయంగా చూశాడు. అది కాదండీ... మొదటిసారి రక్తమిచ్చినప్పుడు వెయ్యి ఇచ్చారు. ఆ తర్వాత అయిదొందలు ఇచ్చారు. వంద ఇచ్చినా నేనేమీ అనలేదు. తీరా ఇప్పుడు యాభై ఇస్తాననడం ఏం న్యాయమండీ?

'నా తప్పేం ఉంది, బాబూ! నువ్వు పీనాసివి. నీ రక్తం నా వొంట్లో చేరడంవల్ల నేను కూడా క్రమక్రమంగా పీనాసిని అయిపోయాను' అని మూల్గాడు ధనికుడు. దాంతో పీనాసి ముఖం పాలిపోయింది.

జి.వి.జి.

సుబ్బమ్మ ప్రారంభించింది "ఈడ్నుంచి పొయివంక పది రోజులు ఇద్దరం కూలిపనికి పొయినం. ఆడ కాంట్రాక్టరు పది పైసల కూలి ఎక్కవే చేపిచ్చుకున్నా, కూడు పెట్టడాన్కి ఏడ్సి సస్తాడు. జొన్న సంగటి పెడ్తాడు. దాంట్లోకి బ్యాల్లకు కర్చు ఎక్కవైతాదని బియ్యప్పిండి, చింతపండూ పిసికి పులుసుపోస్తాడు. ఇరవై రోజులు అయితావే కొత్తగొచ్చినోల్లందరికీ బేదులు పెట్కున్నాయి. ఈయప్పకు జరం గూడ వొచ్చింది. దేశంగాని దేశం వొగరూ మనమాట మాట్లాడరు. డాక్టరుకాడికి బోవాల్నంటే యాడికిబోవాల్నో తెలీదు. మేం పనిజేసేది వూరికి సంగవ దూరముంది. కంట్రాక్టరుమ అడిగితే 'వాకేం సమందం! రోగమొస్తే మీరే బొయ్యి సూపిచ్చుకోవల్ల' అన్నాడు. మొలకసీమోల్లు మాతో పాటి పది యిండ్లు వచ్చినారు. వాళ్ళు సాయంజేసి 'దార్వాడ'కు తీస్కపొయ్యి ఆస్పత్తిరిలో జేరిపిచ్చినారు. ఆస్పత్రిలో జేరిన రెండో రోజు దొడ్డికి బోతే రక్తం పడబట్టింది. వాగ్గూడ బేదులు పట్కున్నాయి. ఆస్పత్తిరిలో నెల రోజులున్నాం. కాంట్రాక్టరు కాడికి బొయ్యి డబ్బులడిగితే మా. కూలి డబ్బులు మూడొందలు చేతులో బెట్టి ఇంగ ఇంటికి బొమ్మన్నాడు. వొచ్చిన డబ్బులు మందులకు, బస్సులకే అయిపోయినాయి. ఇంగ నెల్రోజులు గులిగెలు, టానిక్కు తీస్కోమని డాక్టరు జెప్పినాడు" ఒక్క గుక్కలో కథంతా చెప్పి మూగబోయింది సుబ్బమ్మ. వుల్లన్న కొడుకు పక్క జూసినాడు. వాని కండ్లల్లో అట్నే నీళ్ళున్నాయి. "నాయినా! నేనింగ యాడికీ బోనే! దేశంగాని దేశం కూడుగాని దొరకదు. ఒగల సచ్చిపోతే కుక్కసావు అయితదే! ఈడ్చిపారేసే దిక్కు గూడా లేదు. సావో! బతుకో అందురం ఈడ్నే వుంటామే!" అని దీనంగా అడుక్కున్నాడు.

కొంసేపు వుల్లన్న ఏమీ మాట్లాడలేదు. మౌనంగా తల వంచుకొని వుండిపోయినాడు. మళ్ళీ ఒకసారి కొడుకు పక్క చూసి "ఏముందని ఈడ వుంటావురా? రెండెకరాల పొలం వాన బడ్తే పంట, లాకపోతే లా! నలుగురం ఎట్లా బతుకుతాం. శ్రీశైలం ప్రాజెక్టు గడితే నీళ్ళొస్తాయి, కరెంటొస్తాది. దేశం ముందుకు పోతాది అనిరి. ప్రాజెక్టు కట్టిరి. దేశానికంతా నీళ్ళిచ్చిరి. మనకు ఈ పొద్దటికీ రాలా! అందురికీ కరెంటొచ్చిన పదేండ్లకు మనూరి కొచ్చె. యాడ దేశంముందుకుబాయనో యేమోగాని మన బతుకులు మాత్రం ఈడ్నే వున్నాయి. ఏముందని ఈడవుంటావు. కష్టమో సుకమో ఆడ్నే బతకాల" అంటూ నిట్టూర్చి మళ్ళీ గోడకు జారగిలపడ్నాడు.

ఇంతసేపు తండ్రీ కొడుకుల మాటలింటున్న సావిత్రమ్మకు వొల్లు మండింది. "ఏంది నువ్వు మాట్లాడ్తాందేది. పిల్లోడు పీనిగ మాదిరి అయ్యొచ్చి ఇంక నేను పోనో, ఆడికి బోతే సచ్చిపోతానో' అని ఏడుస్తా వుంటే మళ్ళీ ఆడికే బొయ్యి బతకమంటావు"

*** ఇంగ్లీషు జోక్: ***

పెళ్ళికాని కూతుర్ని తీసుకుని డాక్టర్ దగ్గర కెళ్ళింది తల్లి.

కూతురుకి పరీక్షలన్నీ చేసాక డాక్టర్ కిటికీ దగ్గరకెళ్ళి ఆకాశం లోకి చూస్తున్నాడు.

"ఏమైంది డాక్టర్?" తల్లి ఆత్రంగా అడిగింది.

"ఏం లేదు. పట్టపగలు ఆకాశంలో నక్షత్రం కనిపిస్తుందేమో చూస్తున్నాను"

— వీరభద్రరావ్ పమ్మి

"నీకు తెలీదు నువ్వూర్కోయే! ఈ రెండెకరాల సేద్యం ఇద్దరు జేసేదా? ఈడ ఏముందని వుంటాడు. మనం బతకడమే కనా కష్టంగుంది. ఇంక వోడూ, వోని పెండ్లాం ఏం తింటారు. ఏం జేస్తారు. కష్టమనుకుంటే ఎట్ల. నాలుగు సొట్ల కష్టబడితేనే సుకొనమొస్తాది, నేనేం ఇవ్వడే పొమ్మంటన్నానా? నెల్రోజులు ఆగి కొంచెం తేరుకొని పొమ్మంటన్న" కసురుకున్నాడు వుల్లన్న. ఈ మాటలు వింటూనే సావిత్రమ్మకు అరికాలి మంట నెత్తికెక్కింది.

"నువ్వేమన్నా మనిషా? పసరమా? ఇంతగాని కనికరం లేకుండా మాట్లాడ్తాండావు" అట్టే తగులుకుంది మొగుణ్ణి.

అమ్మా, నాయినా ఇట్లా కొట్లాడుకుంటుంటే మధ్యలోకి వొచ్చినాడు ఈరన్న. తండ్రి పక్క తిరిగి "నాయినా! ఆడ జేసే కూలేదో ఈడ్నే జేస్తాంలే. నేనూ నా పెండ్లాం ఇద్దరం ఈడనే కూలికి బోతాం" అన్నాడు.

"మళ్ళీ అదే మాట మాడ్లాడ్తావు గదరా! ఆ పని ఇంతకు ముందు ఈడ జెయ్యలాకనా? ఏంటికి నిన్ను బయటికంపిచ్చిందేది" వుల్లన్న ఇంక తగ్గదలుచుకోలేదు. ఏ మాత్రం తగ్గినా అమ్మా కొడుకులు ఇద్దరూ యేడ్చో, తూడ్చో ఒప్పిచ్చేటట్టున్నారని వుల్లన్నకు అనిపిచ్చింది. అందుకని ఇంగ తగ్గదలుచుకోలేదు.

"మాజేనాయిన కాడికి ముందోళ్ళు ఎట్ల బతికినారో యేమో నాకు తెలదుగానీ, మా నాయిన కాణ్ణుంచి కులానికి తక్కవైనా యా కాపోనికీ తక్కువ బతకలేదు మేం. మా నాయిన బలిజ ఈరన్న ఇరవై ఎకరాలు సేద్యం జేస్తే నేను దాన్ని నలభై ఎకరాలు జేసినా, నాలుగ్గాస్లు సేద్యం బెట్టి చేన్లో దిగితే యా కాపు నా కొడుకు నా పంట దీసినాడు. నియ్యక్క..." అని తొడగొట్నాడు.

కొడుకు పక్క ఒకసారి జూసి "మట్టి నట్కోని మాణిక్యాలు తీసినార్రా! యా పొద్దు యా నా కొడుక్కాడా పది పైసలకు చెయ్యి జాపలేదు. ఈ పొద్దు నా కొడుకు మళ్ళీ ఈ వూళ్ళోనే కాపోల్ల కాడికి కూలీకి పోతాడా? బలిజ ఈరన్న మనమడు ఉందూర్లోనే కూలికి పోతన్నడంటే నగుతారు. సొలు సొల్లే బోమాట్లాడినారు. నోర్మూసుకోండి' ' ఆపకుండా తల్లినీ, కొడుకునూ ఇద్దర్నీ గదమాయించి మాట్లాడినాడు వుల్లన్న.

వుల్లన్న మాటలు ఆగినాయో లేదో సావిత్రమ్మ పైకి లేచింది.

"నాయబ్బ! మీ ఓల్లు అంత పోతు మొగోల్లయితే, ఆ వూర్లోనే ఏంటికి బడి సచ్చినట్టు. ఆ పొద్దు మా యన్న వొచ్చి పిల్చినపుడే వోల్లెంబడి నెహ్రూనగర్ పోయి వుండొచ్చు గద. ఈ వూర్లో కూలికి బోనీక నామార్దా అయితే ఊరు ఇడిపొచ్చుగద!లా! ఈ వూర్లోనే వుండల్ల. ఉన్న వొగ పిల్లోడు నోట్లో మట్టిగొట్కోని సావల్ల" మాటకు మాట అంటించింది.

"ఆ! ఆ పొద్దు మీ యన్న ఎంబడి పొయ్యింటే, గతిలాక మామగారి యింటి కొచ్చినాడంటుండ్రి. మీ వోల్లు నన్ను పెద్దగానగాణ్ణి చేసిందురు" వెక్కిరించినట్టు మాట్లాడినాడు వుల్లన్న.

"ఏం పొయ్యింటే, కనాకష్టం. యాలకు కూడన్నా దొరికేది" దెప్పి పొడిచింది సావిత్రమ్మ. వుల్లన్నకు అహం దెబ్బతినింది. ఇంగో మాట అందుకునే లోపే కొడుకు అందుకున్నాడు.

"నేనప్పడే జెప్పినా, నాయినా! చేనికి నష్టపరిహారం నలభై వేలు వొస్తాయి. వొస్తానే నందికొట్కూరు బొయ్యి చిన్న బీడీల బంకన్నా పెట్టుకుందామని. వొగాల పొలం ఈడ్నే రెండెకరాలో మూడెకరాలో కొన్నా, నారానికోతూరి నువ్వే, నేనో వొచ్చి సూసుకోవొచ్చని. ఎన్నితూర్లు జెప్తి. యింటివా?

నీ పట్టునీదే. ఎవరెట్లబోతే నీకేం. నువ్వు మాత్రం ఈ వూర్లోనే వుండల్ల. పోనీ మేలు పొలమన్నా కొంటివా? లా! తొండలు గుడ్లు బెడతాయి. నీళ్ళా, నిడుసులా? ఏం జూస్కోని కొంటివి. అగ్గవ కొస్తాందని ఆశపడితివి. చేసేదంత నువ్వుజేసి మమ్మల్ను సంపుతాండావు" నిష్టూరంగా మాట్లాడినాడు కొడుకు.

యింక సావిత్రమ్మ తట్టుకోలేకపోతాంది. మనసులో వున్న ఆక్రోశమంతా యీరోజు దింపుకోవాల.

"ఆట్లడుగు నాయినా! మనబతుక్కు తినడానికి తిండిలేదు, వుండడానికి కొంపలేదు గానీ నామర్దా! మూడు గానులోనిగ్గూడా,, ముప్పావలా గౌరు వంగావల్ల" అని యింకా మాట పూర్తి కాలేదు, వుల్లన్న విసురుగా పైకి లేచాడు.

"నన్ను మూడు గానసలోడంటావా? నరికి పోగులు బెడ్తానియ్యామ్మ" అంటూ గుభీ, గుభీమని పెండ్లాన్ని కొట్టడం మొదలు పెట్నాడు. చిన్న

ఈరన్న తండ్రికి అడ్డం బొయివాడు. వుల్లన్న ఈడ్చి పక్కకు పారేసివాడు. చిన్న ఈరన్న యింక లావ లేకపోయివాడు. వుల్లన్న మళ్ళీ కొట్టడం మొదలు పెట్నాడు. సావిత్రమ్మ ఏడువు ఎత్తుకుంది. "నిన్ను కట్టుకున్నప్పట్నుంచేనే ఈ దరిద్రం. యిది కొంపా! యిది సంసారమా? తిన్నీక తిండిలా? కంటికి నిద్రలా? వా పొత్తు తిని అందురూ వామీదబడి వడ్చినస్తారు –అందరూ బొయ్యి ఏట్లోబడండి. వా పావానికి సుకం గుంటుంది"

వుల్లన్న అరువుల, సావిత్రమ్మ ఏడ్పులు విని మాబుసాబు ఉరికెత్తి గుడిసెలోకొచ్చివాడు.


"ఏందిమామా? ఆడదాన్ని కొడతావు. బో పెద్ద మొగోనివిగాని.రా!" అని వుల్లన్నమ ఈడ్చకపోయి వాడు. బొడ్రాయికట్టకాడ కూచోబెట్నాడు. వుల్లన్న తల పట్కోవి కూర్చున్నాడు.

** ** **

పొద్దు మునిగింది. పసరాలు యింటికొస్తు వ్నాయి. కట్టమీద కూసున్న వుల్లన్నకు దిగులుగా వుంది. కట్టకాడ యిద్దరు ముగ్గురు పలకరి చ్చివా మాట్లాడలేదు. నీరసం కమ్ముకుంది. కళ్ళు తెరుచుకోమున్నా మనిషి స్పృహలో లేవట్టే వున్నాడు. వెమ్మదిగా లేచి వడక ప్రారంభించాడు. కాళ్ళు ఏటిగెడ్డ కాడికి పోతున్నాయి. ఫట్‌మని బొటివే లికి రాయి తగిలింది. "అమ్మా" అని బాధగా కాలు పట్టుకొని కూచున్నాడు. బొజ్జ పగిలి గోరు చిట్లింది. కండ్లు తిరుగుతున్నాయి. మెల్లగా లేచి పక్కనే వున్న చింత చెట్టు కిందికి బోయివాడు. కూర్చున్నాడు. ఆలోచనలు తెగటం లేదు. తప్పు ఎక్కడ జరిగింది? పెండ్లాన్ని కొట్టినందుకు బాధ పడుతున్నాడు. యింతకు ముందు చాలాసార్లు మాటా మాటా అనుకున్నా ఎప్పుడూ చెయ్యి జేస్కో లేదు. కావురానికొచ్చినప్పట్నుంచి సంసారమంతా తనే జూస్కుంది. కూలోల్లు సేన్లో పనికి దిగే యాలకు, యింట్లో సంగటిజేస్కోని, సద్ది తీసు కోని సేనికొచ్చేది. కూలోల్లతోపాటు పనిజేసేది. దాని సాయం లాకపోతే యిరవై ఎకరాలు నలభై ఎకరాలు అయ్యేదేనా? అనుకున్నాడు. నలభై ఎక రాల పొలం గుర్తొస్తూనే వుల్లన్నకు మళ్ళీ పాత వూరు గూర్తొచ్చింది. యేడు పొచ్చింది.

"ఎంత మంచి పొలం. ఏటినీల్ల పారుదల వున్నవూరు. వాలుగ్గాన్ల సేద్యం.యింటి నిండా మనుసులు. లంకంత పెద్ద యిల్లు.. ఎట్ల బొయివాయి..!"

యిందరమ్మ ఎలక్షన్లలో వోడిపోక ముందు పాత వూర్లోకి వొగరోజు తాసిల్దారు పోలీసుల్ను ఎంట బెట్కోని వొచ్చివాడు."శ్రీశైలం ప్రాజెక్టు కడతా వున్నాము ఈ వూర్లన్నీ మునిగిపోతాయి. మీరు వూరు యిడిసి పెట్టండి. పొలానికింత, దిబ్బ కింత, యింటి కింత నష్టపరిహారం యిస్తాము. గెట్టు మీద కొత్త యిండ్లు కట్టుకోండి" అని చెప్పి





వారు. చేతికి పైసా యియ్యకుండా వూర్ను యిడిసి పెట్టమంటే వున్నట్టుండి యాడికి బోతారు. వూర్లో ఎవురూ కదల్లేదు. మళ్ళీ మూడు నెలల తరు వాత పెద్ద మిషీన్లతో వచ్చి గుడిసెలన్నీ పీకేసినారు. రెండు రోజుల్లో ఖాళీ చెయ్యకపోతే యిండ్లు గూడ పడగొడ్తామన్నారు. యిండ్లు కూలగొట్నారు. అందరూ ముల్లా మూటా సర్దుకోని గెట్టు మీది కొచ్చినారు. న్యాయం జేస్తామని అధికార్లు చెప్పినారు. కొతవూరు గెట్టు మీద యేస్కోండి కరెంటు యిస్తాం. స్కూలు కట్టిస్తాం, నీళ్ళిస్తాం. పిల్లలకు ఉద్యోగాలు యిస్తామన్నారు. తరి పొలా నికి ఎకరాకు రెండు వేల అయిదునూర్లూ, మెట్టక అయిదొందలూ యిస్తామన్నారు. మొత్తం లెక్కలేసి వుల్లన్నకు యినభైవేలు యిచ్చినారు. అవి గూడా అంతా వొగసారి యియ్యలా. రెండు వాయిదాలు. మొదటి వాయిదా నలభై వేలతో ఎన్ని ఎకరాలు కొనగలరు? పాత పొలమంత సారమైన న్యాల దొరుకుతుందా? వొచ్చినా నీళ్ళు గావొద్దూ? రెండోతూరి వొచ్చిన డబ్బుతో బోరింగు ఎయిస్తే చుక్కనీరు పళ్లేదుగానీ కంట్లో నీల్లు దిగి వాయి. యింటికి రెండు వేలు యిచ్చినారు. రెండు వేలలో కొత్త యిల్లు కట్టుకోవడం సాధ్యమైతుందా? యివన్నీ ఎవుడు ఆలోచిస్తాడు. గవుర్మెంటోనికి ఆలోచనరాదు. అవసరం లేదు దానికి. ఎందు కంటే రైతులు దానికి దాయాదులు. దాయాది మత్సరం వుండనే వుంది. ఏంటికి పట్టించుకుం టాది దాయాదుల్ని పట్టించుకోదు. ఆలోచించిన కొద్దీ వుల్లన్న కుంగిపోతున్నాడు. "దాయాదులు.. దాయాదులు".. మాటి మాటికీ గొణుక్కుంటు న్నాడు. ఎవురో వస్తున్న చప్పడైంది. వొక మున లాయన దగ్గరగా వచ్చి వుల్లన్న వైపు చూసివాడు.

"నువ్వా బావా? ఏంటికి యియ్యాల కాడ ఈడ కూకోనుండావు. బూతిన్నావా లేదా? యింటికి బో! మా యక్క కాచుకోనుంటాది" అని తన దారిన తను పోయివాడు. వుల్లన్నకు అక్కడి నుంచి కదల బుద్ధి కావటం లేదు. మళ్ళీ జ్ఞాపకాలు. మాతాతల కాణ్ణుంచి బతికినవూరు. బతికిచ్చిన వూరు. నీల్లల్లో మునిగినా రోజుకు ఒగతూరన్నా దానిపక్క జూడ కపోతే కునుకురాదు.. వూరు యిడిసి పెట్టరాదని నేనే పట్టుపట్టి. అయినా 'ఏముంది'దని వుండల్ల ఈ వూర్లో. పిల్లోడు జెప్పినట్టు కొట్కోరు బొయ్యి బీడీ బంకు పెట్కున్నా బాగుండేది. యింగ యిప్పుడేం జేస్తాం. చేతులో పైసా లేదు" ఆలోచిస్తున్న కొద్దీ పెండ్లాం మాట్లాడిన దాంట్లో, పిల్లోడు మాట్లాడిన దాంట్లో తప్పేమీ లేదని వుల్లన్నకు అనిపించింది. వల్లె తీసుకోని మొగం తుడుచుకున్నాడు.

** ** **

యింత చీకటి పడినా వుల్లన్న యింటికి రాలేదు. సావిత్రమ్మకు భయమైంది. మధ్యాహ్నం కొట్లాట అయినప్పట్నుంచి తలా వొగదిక్కు మాట్లాడకుండా వున్నారు. చిన్నఈరన్న బైట మంచం మీద పండు కోని ఆకాశం దిక్కు చూస్తున్నాడు. సావిత్రమ్మ లేచి కొడుకు దగ్గరికొచ్చింది. "సాపోడా? మీ నాయిన యాడికి బాయనోయేమో? ఈ సీకట్లో యాడ తిరుగుతాండాడో యేమో? పో! నూసి రాపో! పాపిష్టిదాన్ని పొద్దుగూకులూ ఆ మనిసి పానాన్నే పడి ఏడ్చి సస్తాన్నా! పో నాయినా!" అని కొడుకును లేపింది. చిన్నీరన్న మాట్లాడకుండా లేచి వల్లె భుజానేస్కోని కట్టకాడికి బొయివాడు. ఆడ వుల్లన్న కనిపిచ్చలా, సక్కగ పక్కీరప్ప ఇన్నా యిన కాడికి బొయినాడు!

పక్కీరప్ప పసిలకు మాత యేస్కుంటావ్నాడు.



ఈరవ్వను చూస్తానే "యేం సిన్నా ఎప్పదొస్తివి? పాప బాగుందా? " అన్నాడు.

"వయిటాలొస్తి సిన్నాయవా! నాయినేమన్నా కవి పిచ్చెనా?" అని గొణిగినాడు.

"అవు. యేటివక్క పోతానుండె. దొడ్డికిగావ పోతాన్నాడేమోని నేను పలకరీలా, యేం యింగా యింటికి రాలాదా?" అడిగినాడు పక్కీరవ్వ.

"లే! నాయవా" తల వంచుకొని జవాబు యిచ్చినాడు ఈరవ్న.

"యింట్లో కొట్లాడుకున్నారా! లాకపోతే ముసిలోడు ఇంత సీకట్లో యింటికి రాకుండా యాడికి బోతాడు" అనుమానంగా అడిగినాడు పక్కీరవ్వ.

"అదిగాదు సిన్నాయవా" అంటూనే పొద్దున జరిగినదంతా చెప్పినాడు ఈరవ్న.

"ఎంత పని జేస్తివి సాపోడా! ముసిలోడు ఎంత పానం పిసుక్కున్నాడోయేమో? నీకు మాత్తరం తెలీనిదేముంది ప్రాజెక్టు కట్టినంక మ మార్లో బాగు పడ్నోడు ఎవురన్నా వుంటే అగో ఆ సుబ్బారెడ్డి వొకడే. అది గూడ వాడేం సేద్యం జేసి సైకొచ్చినాడా? వకీళ్ళకు భూముల కేసులు యిప్పిచ్చి కమీషన్లు తీసుకున్నాడు. రైతుల వోట్లో మట్టి గొట్టి వాడు లాభపడ్నాడు. రైతుల్ను మోసం జేసి వకీళ్ళు లాభపడ్నారు. లంచాలు తిని రివిన్యూ యినిస్పెక్టర్లు తాసిల్దార్లు, కరణమోల్లు లాభపడ్నారు. రైతులందరూ దుమ్ముగాకి పోయినారు. అందరితోపాటే మీ నాయిన. మొదటి తూరి వొచ్చిన డబ్బుల్తో యాదో ఒకట్లాటిది పొలంగొన్నాడు. మేలిపొలమే కొవాల్నంటే డబ్బులు యాణ్ణుంచొస్తాయి. గవుర్మెంటు యిచ్చే రేటు కంటే, బైట పొలం రేటు సగానికి సగం ఎక్కువ. రెండోతూరి వొచ్చిన డబ్బుల్లో పది వేలు బోరింగుకు పెట్టిరి. కర్మగాలి అదీ మాక్కపాయ. రోగాలు, రొష్టులు, మీయక్క తొల్సూరి కాన్పు. కర్సుమీద కర్సు. యింగాడ మిగుల్తాది. మీ నాయిన మాత్రం యేం జేస్తాడు" అంటూ చిన్నీరవ్న మొగం వైపు జూసినాడు.

"అదిగా! వా మాటని అప్పడే కొట్మూరు బొయ్యింటే ఎట్లో వొగట్లా బతికిందుము" అన్నాడు చిన్న ఈరవ్న.

"ఎట్లా తిక్కపిల్లోనివిరా నువ్వు! కొట్మూరు ఏమన్నా సొర్గంలో వుందా? అదిగాని వాలమీదనే వుంది. నీకాడున్న బొట్టు పైసతో ఆడికి బొయ్యి యేం యాపారం జేస్తావు. యాడయినా నువ్వు మోసం జేసేబతకాల. నీచాత, నాచాత ఏమైతాది? మావోడుగాని నీ లెక్కనే నా మీద యింతెత్తు - ఎగిరి కొట్మూర్లో కాపరం పెట్టే. ఏమైంది? మూడు నెలల్లో ముండమోపిచ్చుకోని, ఏద్చుకుంటూ మళ్ళీ నాకాడికొచ్చినాడు. మనకు చాతనైంది యింగ వొగటే. రిక్షా తొక్కుకుంటూ బతకాల. దీనికాడికి అదే మేలంటావా?" అని అగిపోయాడు. చిన్నాయన మాటలు యిన్నంక యింగ చిన్నీరవ్న మాట్లాడలేదు.

"సరె సరేలే! ముసిలోడు యాడికీ బొయింటడులే! నువ్వు బొయ్యి యేటికాడ జూడు. నేను ఆడ వణకల్లో ఎతికొస్తా. మాలోల్ల యింద్ల కాడ యేమన్నా వున్నాడేమో? పో" అంటూ చిన్న ఈరవ్నను ఏటి వక్క వంపిచ్చినాడు.

చిన్నఈరవ్న యేటి పొడూతా జూసినాడు. వూర్లో తెలిసినోల్ల యింద్ల కాడికంతా పొయ్యి, లేపి అడిగినాడు. ఎవురూ ఏమీ చెప్పలేదు. మొగం యాలేసుకొని యింటికొచ్చినాడు. గుడిసె ముందు అమ్మ మొగం జూస్తానే

"నాయిన యాడా కనవడలేదే" అని తల్లిని కరుచుకొని యేడ్చినాడు. పరిస్థితి మళ్ళీ మొదటి కొచ్చింది. తల్లీ కొడుకుల యేడుపులో సుబ్బమ్మ, పసిపిల్ల కూడా యేడ్చినారు. అందరూ అట్నే కూర్చున్నారు. రాత్రంతా ఎవరికీ నిద్రలేదు. గుడిసె బయటనే జాగారం. ఎవరి మనసుల్లో వాళ్ళకు పాత జ్ఞాపకాలు.... నిద్ర, మెలుకువ కాని స్థితిలో అట్నే కూర్చున్నారు.

** ** **

ఎప్పడో తెల్లవారుజామున చల్లగా నెత్తి మీద చెయ్యి పడితే చిన్నీరవ్న వులిక్కిపడి కూర్చున్నాడు. ఎదురుగా తండ్రి. తండ్రిని కరుచుకొని గట్టిగా యేడ్చినాడు.

"ఛిట్లబడిసస్తాననుకున్నావా? తిక్కనాకొడక" అంటూ ప్రేమగా కొడుకు వొళ్ళంతా వునికినాడు. సావిత్రమ్మ, సుబ్బమ్మ కూడా దగ్గరగా వచ్చి కూర్చున్నారు. వుల్లన్న కొడుకు పక్క జూస్తూ "మీ నాయిన అంత పిరికోడనుకున్నావా? ఈ వూర్లో కాపోల్లకు తొడగొట్టి నిలబడి నోల్లంరా? యింత వరకు ఈ చెయ్యి మట్టి చెరిగి మానిక్యాలు తీసింది నియ్యక్క! నేను చస్తానా? పనవున్నేన్నిరా? సేద్యం ల్యాకపోతే ల్యాకపాయె" అని వెనక వున్న వల బైటికి తీసినాడు.

"నువ్వేం బయపడొద్దు. వొల్లు బాగయినంక నువ్వూ నీ పెండ్లాం రెండెకరాలూ సేద్యం జేస్కోండి" అని కొడుకును దగ్గర తీసుకున్నాడు. సావిత్రమ్మకు ఆశ్చర్యంగా వుంది. వుల్లన్న బీడి ముట్టిచ్చినాడు.

"వొల ఆ పక్క పట్కోయే. కొంచెం సరి జేసుకోవాల" అని పెండ్లాన్ని పిలిచినాడు.

పిట్టలు కిచకిచమని శబ్దం చేస్తున్నాయి. మసక మసక వెలుతురులోనే వల సిద్ధం జేసుకొని కూర్చున్నాడు.

"ఈ పక్కీరవ్వగాడు యాడికి బాయె. యింగా రాలా!" అని గొణుక్కుంటున్నాడు.

"కొత్త బిచ్చగాడు పొద్దెరగడని యింగా తెల్లారలా! అప్పడే యాడికిబోతావు కొంచేపు కునుకు తియ్యి"అని సావిత్రమ్మ అంటుండగానే పక్కీరవ్వ వచ్చినాడు. సావిత్రమ్మను జూసి.

"వొదినా రేత్రికి నాకు చావల వులును పెట్టాల" అని నవ్వుకుంటూ అన్నాడు."జల్లలు జల్లలు పట్కరాపోండి పెద్దాగాని" అని సావిత్రమ్మ అంటుంటే మహాసేద్యగాడు వుల్లన్న వొల తీస్కోని బాట పట్నాడు.

❖

## భిన్నత్వంలో ఏకత్వం

మహారాజును సందర్శించి తన బీదరికాన్ని దూరం చేసుకోవాలని రాజ్యసభలో ప్రవేశించాడొక కవి. మహారాజు సభలోకి ప్రవేశిస్తుండగా గంభీరమైన తన గొంతెత్తి

"అహంచ త్వంచ రాజేంద్ర!
లోకనాథ మభావసి"

— ఓ మహారాజా!

మనమిద్దరమ్మూ లోకనాథులమే సుమా! అనే అర్థ శ్లోకాన్ని పఠించి ఊరకున్నాడు. మహారాజుతో సహా సభ యావత్తూ ఆశ్చర్యంగా ప్రశ్నార్థకంగా కవి వైపు దృష్టి సారించగానే ఆ కవి నవ్వుతూ—

"బహువ్రీహి రహం రాజన్!
షష్ఠీ తత్పురుషో భవాన్"

— అని వివరణనిస్తూ ఆ శ్లోకాన్ని పూర్తిచేయగానే సభ కరతాళ ధ్వనులతో నిండిపోయింది. లోకనాథుడన్న సమాసం తనపట్ల బహువ్రీహి గానూ (లోకమంతా నాథులను కలిగియున్న వాడు– అంటే ప్రతి వ్యక్తివద్దా యాచించవలసిన అవసరమున్నవాడు). మహారాజుపట్ల షష్ఠీ తత్పురుషముగానూ (లోకానికే అధి నాథుడు) అన్వయించి సమర్థించుకొన్న ఆ మహాకవి సామర్థ్యం అతన్ని ఆ తర్వాత శ్రీనాథునిగా (సిరిగలవానిగా) చేసి యుంటుందని వేరే చెప్పనవసరం లేదుకదా!

— శ్రీమతి గొల్లాపిన్ని (పాణ్యాం) వసుంధరాదేవి